

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | శుక్రవారం | నవంబర్ 24,2023 | www.navatelangana.com

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- స్పీడు తగ్గిన కారు... హస్తంహావా
- 6 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఎదురీత
- కొల్లాపూర్‌లో బర్రెలక్క ప్రభావం
- నాగర్‌కర్నూల్‌లో జనసేనకు బేజేపి దూరం
- శరవేంగా రాజకీయ మార్పులు



జిల్లాలో అధికార బీఆర్ఎస్‌ది ఎదురీత. స్పీడు తగ్గిన కారు.. హస్తం హావా నడుస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే... ఆరు స్థానాల్లో కాంగ్రెస్ గెలువడం ఖాయం. కొల్లాపూర్‌లో బర్రెలక్క ప్రభావం.. నాగర్‌కర్నూల్, కల్వ కుర్తి, మహబూబ్‌న గర్‌లో బీజేపీ గెలుపో టములపై తీవ్ర ప్రబావం చూపే అవకాశాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్‌లో బీజేపి, జనసేన పోత్తులో భాగంగా జనసేన బరిలో నిలిచింది. అయితే బీజేపీ మాత్రం ప్రచారానికి సహకరించడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కారు పార్టీకి ఎదురీత తప్పడం లేదు.12 స్థానాలలోనూ.. గట్టి పోటీ ఎదురుకుంటుందని పలువురు తెలిపారు.ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిది అనేది వెచి చూడాలి మరి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

4లో...

బీఆర్ఎస్‌కి పట్టం కట్టండి

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు





నవ తెలంగాణ -ఊట్కూర్

అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్‌ను మరోసారి పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు గురువారం సాయంత్రం మక్తల్ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పింఛన్ కళ్యాణ లక్ష్మి రైతుబంధు కేసీఆర్ కిట్ రైతు బీమా షాదీ ముబారక్ 24 గంటల కరెంట్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతు ందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి ముఖ్యమంత్రి అయినా వెంటనే ఆసరా పింఛన్లు పెంపు సౌభాగ్య లక్ష్మీ పథకం సిలిండర్ రూ.400 కు ఇవ్వటం తోపాటు తదితర సంక్షేమ పథకాలు పథకాలు అమలు అన్నారు. 24 గంటల కరెంట్ కావా లంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రావా లన్నారు. తెల్లా రేషన్ కార్డుదారులకు అధికారంలో వచ్చిన వెంటనే సన్న బియ్యం సరఫరా చేయటం జరుగుతుందన్నారు. మరోసారి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేయండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలికలు సంజయ్ కుమార్ మిశ్రా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటు విషయమై గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్రా, జిల్లా పోలీసు పరిశీలకు రాలు ఇలక్కియా కరుణాగరన్, ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, పాలమూరు విశ్వ విద్యాలయం విసి లక్ష్మీ కాంత్ రాథోడ్,రిజిస్ట్రార్ గిరిజ మంగ తాయారు,అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియం , లైబ్రరీ, ఎగ్జామినేషన్ బ్రాంచ్ తదితర భవనాలను వారు పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ,నిర్దేశించిన విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధించి పూర్తి వివరాలతో సహా మ్యాపు, కొలతలు, డయాగ్రమ్ వంటివి తక్షణమే తయారు చేయాలని సాధారణ పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్రా అధికారులకు సూచించారు.మహబూబ్నగర్ ,జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అనిల్ కుమార్ ,మోహన్ రావు, నటరాజ్ ,పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషన్ రావ్, రెవెన్యూ అధికారులు ,పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు

వృద్ధులకు హెూం ఓటింగ్ సౌకర్యం : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన 80 సం .పైబడిన వ్యక్తులు, వైకల్యం గల వ్యక్తులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని జిల్లలో గద్వాల్ పరిదిలో 15 మంది దరకాస్తు చేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం గద్వాల పట్టణంలోని గంట వీధిలో కలెక్టర్ పాల్గొని 265 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండే సి .రాజు ,1065 నెంబర్ తో దివ్యాంగుడు ఓటు హక్కు వినియోగించుకున్నారని లెక్టర్ తెలిపారు. ఓటరు ఆధార్ కార్డు నమోదు చేసుకుని పోస్టల్ బ్యాలెట్ అందివ్వగా దివ్యాంగుడు బ్యాలెట్ బాక్స్ లో ఓటు హక్కు వినియో గించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివ్యాంగుడిని ప్రశ్నిస్తూ ఎన్నికల సంఘం ఈసారి హెూమ్ ఓటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి మీ ఇంటికే వచ్చి ఓటు వేయించుకున్నందున ఎలా ఉందని అడిగారు. దానికి దివ్యంగుడు స్పందిస్తూ గతంలో ఎన్నికల సమయంలో క్యూ లైన్ లో నిలబడి గంటల వరకు వేచి ఉండేవారమని ప్రస్తుతం హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేయడమ చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్ర మంలో మైక్రో అబ్జార్వర్ కృష్ణా లలిత్, అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, పోలింగ్ అధికారి మహేందర్ గౌడ్, తాసిల్దార్ వహీదా, బిఎల్ఓ అరుణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మాట తప్పిన 'బీజేపీ'

- పొత్తుల నియమాలు ఉల్లంగించిన స్థానిక నాయకులు
- ఏకంగా పోటీకి దినిన సీనియర్ బీజేపీ రెబల్
- నాగర్‌కర్నూల్ జనసేన అభ్యర్థి వంగ లక్ష్మన్‌గౌడ్



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పోత్తుల నియమాలను ఉల్లంగిస్తోంది. బీజేపీ, జనసేన పోత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా వంగ లక్ష్మణ్‌గౌడ్‌కు టికెట్ ఇచ్చారు.నన్ను బలపరచాల్సిన బీజేపీ పోత్తు నియమాలను తుంగలో తొక్కుతుందని ఆయనతో పాటు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏవైనా రెండు పార్టీలు కలిసి పోత్తుంటే బేషరతుగా మద్దతు ఇవ్వాల్సింది. అయితే మద్దతు ఇవ్వకపోగా రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉంచడం నియమాలకు వ్యతిరకం అంటూ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అదిష్టానం స్పందించి ఇక్కడ బీజేపీ నుంచి మద్దతు వచ్చేలా చూడాలని కోరారు. బీసీని సీఎం చేస్తామనే బీజేపీ బీసీకి మద్దతు ఇవ్వకపోగా బరిలో నిలపడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇక్కడ బీజేపీ శ్రేణులను సద్దు మనిగేలా చూడాలని ఆయన సూచించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శుక్రవారం | నవంబర్ 24,2023 | www.navatelangana.com

హన్వాడ మండలాన్ని అభివృద్ధి చేస్తా



హన్వాడ : హన్వాడ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర మంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ అన్నారు . మండలంలోని కొనగట్టుపల్లి,యారోనిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సార్లు ముఖ్యమంత్రులు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి సాధించిందన్నారు పదేళ్ల పరిపాలించిన తెలంగాణ ప్రభుత్వం ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,ఆసరా పింఛన్ల పెంపు, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలతో కాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని ప్రతి చెరువు నింపి సాగునీటిని అందిస్తానని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు . వారి మాయలో పడి ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్ర ́మంలో స్థానిక సర్పంచులు మానస బసిరెడ్డి సుధా అనంతరెడ్డి జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ఎంపీపీ బాలరాజ్ మాజీ జెడ్పిటిసి నరేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ కావాలి వెంకటయ్య హరిచంద్ర నాయక్ జంబులయ్య లక్ష్మీనారాయణ సుధాకర్ మన్నాన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మహమ్మదాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి , సోదరి అర్చన రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గాదిర్యాల్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి, ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజ కవర్గంలో ప్రజల్లోకి వెళ్లినప్పుడు బీఆర్ఎస్ పార్టీ కి విశేష స్పందన వస్తుం దన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారు.ఏ గడపను తట్టిన అడగకముందే మా ఓట్లన్నీ కారు గుర్తుకే అని ఆప్యాయంగా పలకరిస్తున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సమీప బంధువులు గిరిధర్ రెడ్డి,రజిత, అను శ్రీ, గ్రామ సర్పంచ్ పెరికిటి వెంకట్రామిరెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి బాలమ్మ,సందొళ్ళ చిన్న హన్మయ్య,చౌదరి నారాయణ, శీలం హన్మయ్య, సందొళ్ళ రాములు,ఈడిగి అంజిలయ్య, సందొళ్ళ భీమ య్య,దేవనొళ్ళ కృష్ణయ్య,చౌదరి చిన్న బుగ్గయ్య,పొగాకు అంజిలయ్య,కోట్ల రాములు, బద్దుల కనకయ్య,గుండాల కృష్ణయ్య, ఇరువింటి శ్రీనివాసులు, ఆముదాల చిన్న హన్మయ్య,గాజుల అంజిలయ్య,నీలి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులు మారుతాయి : యెన్నం



హన్వాడ : కాంగ్రెస్ పార్టీతోనే పేదల బతు కులు మారుతాయని కాంగ్రెస్ అభ్యర్థి యె న్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం వేపూరు రామన్న పల్లె గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పేదల బతుకులు ఆగమయాయని అన్నారు. నీళ్లు..నిధులు.. నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ ఆగమైందని అన్నారు. ఉద్యోగం నోటిఫికేషన్లు లేక విద్యార్థులు యువత వయస్సు అయిపోయి వారి జీవితాలు ఆగమైనట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు ప్రజాదానాన్ని కమీషన్ల రూపంలో దండుకున్నారన్నారు. పేదల భూములను ఇంది రమ్మ రాజ్యంలో ఇస్తే తెలంగాణ ప్రభుత్వం వాటిని గుంజుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం బలి దానాలు చేసుకున్న వారిని పట్టించుకోలేదని అన్నారు ఇక్కడ పని చేసిన మంత్రి బారిన పడి ఎంతో మంది హైదరాబాద్కు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు పేదలకు 500 కు సిలిండర్ ప్రతి మహిళకు 2500 ఆయుష్మాన్ భారత్ 15 లక్షలకు పెంపు మహిళలకు ఉచిత బస్సౌసులు తో పాటు ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. నియోజకవర్గాన్ని, మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. అభిమాన్యురెడ్డి

రాజాపూర్ : మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గుళ్ళజగన్ పల్లవి వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమాన్యురెడ్డి పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, కొర్ర తండా సర్పంచ్ హన్యా నాయక్, చుక్కంపేట సర్పంచ్ కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్య నాయక్, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా



మహబూబ్ నగర్ : మరింత అభివృద్ధి కావాలంటే తనను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. బరిలో ఉన్న అభ్యర్థులను పోల్చి చూడండని... ఎవరూ అభివృద్ధి చేస్తారో ఆలోచించాలన్నారు. గురువారం స్థానిక అసోసియేషన్ లో మంత్రి న్యాయ వాదులను కలిసి ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరి వల్ల నియోజకవర్గం బాగుపడుతుందో ఆలోచించి వారికే పట్టం కట్టాలని సూచించారు. తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న మహబూబ్ నగర్... ఈ పదేళ్లలో అభివృద్ధి జరిగిన తర్వాత మహబూబ్ నగర్ కు తేడాను గమనించాలని అన్నారు. హైదరాబాద్ లో మహబూబ్ నగర్ ను ఒక భాగంగా మారుస్తామని అన్నారు. న్యూ యార్క్, లండన్ వంటి మహా నగరాల నుంచి 200 కి.మీ దూరం ఉన్న ప్రాంతాలను కూడా ఆ నగరంలో భాగంగానే భావిస్తారని అన్నారు. నియోజకవర్గం పట్ల తనకు సామాజిక బాధ్యత ఉందని, కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయంగా మంత్రి పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారికి, కులాల కుంపట్లు రగిల్చే వారికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మంత్రి కోరారు. మహబూబ్ నగర్ బ్రాండ్ వ్యాల్యూ పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. బార్ కౌన్సిల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి రాంనాథ్ గౌడ్, న్యాయవాదులు కే ప్రతాప్ కుమార్, చంద్రమౌళి, హనుమంతు, జాకీర్, టీ వెంకట రామ శర్మ, జగదీశ్వర్ రెడ్డి, స్వదేశ్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

- తెలంగాణాలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఏఐసీసీ నేత,రాజ్యసభ సభ్యులు జైరాం రమేష్



మహబూబ్ నగర్ : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని ఏఐసీసీ అగ్రనేత, రాజ్యసభ సభ్యులు జైట్కరాం రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల "సమావేశంలో మాట్లాడారు. భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఒక శక్తి ఇచ్చిందన్నారు. భారత్ జోడోయాత్ర తర్వాత కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లు గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని, ఈ పార్టీలతో ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీపడుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడినట్లు తెలిపారు.తెలంగాణ బిల్లు లోకసభలో ప్రవేశపట్టినప్పుడూ ఎక్కడికి వెళ్లినట్లు ప్రశ్నించారు.పదేళ్ల తర్వాత చూస్తే తెలంగాణాలో కేసీఆర్ కుటుంబానికి లాభం కలిగిందని, ప్రజలకు మాత్రం ఎలాంటి ఉప యోగం జరగలే దన్నారు. ఒక కుటుంబం చేతుల్లోనే ప్రధాన మంత్రితత్వశాఖలు ఉన్నాయని ఆరోపించారు. దేశ ంలో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ శాతం . ఎక్కువగా ఉందని, దేశం లో 10 శాతం ఉంటే తెలంగాణలో 15 శాతం ఉంద ́న్నారు. యువకుల ఆత్మహ త్యల్లో తెలంగాణ అగ్ర స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశా రు.9 ఏళ్లలో గ్రూప్-1 ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలం గాణాలో ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. సామాజిక తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, గ్యారంటీ పథకాలను అమలుచేస్తామని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500లు, రూ.500 సిలిండర్, రైతు లకు ఎకరా నికి ఏడాదికి రూ.15వేలు, కౌలు రైతులకు రూ. 12 వేలు అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తీసు కొచ్చిన ఉపాదీ హామీ పథకం వల్ల వలసలు ఆగినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మోహనకుమార్ మంగళం, సంజీవ్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500



మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500 , ఇందిరమ్మ ఇండ్లు 5 లక్షల రూపాయలతో ఇండ్ల నిర్మాణానికి ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. గురువారం మిడ్జిల్, బోయిన్పల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డిని గెలిపించాలని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న నిరుదోగులకు ఒకే సంవత్సరంలో లక్ష ఉద్యోగాలు ఇస్తామనీ ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. అనిరుద్ రెడ్డి ఏ పదవులు లేకుండానే జడ్చర్ల నియోజకవర్గానికి అన్ని గ్రామాలలో ఆపద వచ్చిందంటే ఆదుకునే నాయకుడు అనిరుద్ రెడ్డి అని తెలిపారు. నిరంతరం ప్రజల పక్షాన పది సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులకు వితంతులకు రూ.4000 రూపాయల పింఛను, పది లక్షల రూపాయలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. పేదల గైరాన్ భూములకు పట్టాలిచ్చి పేద ప్రజలకు అన్ని హక్కులు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తుందని తెలిపారు. రైతు భరోసా కింద ఒకేసారి రైతుల రుణమాఫీ రెండు లక్షల రూపాయలు చేస్తుందని ప్రతి రైతు ఎకరాకు రూ.15000 కౌలు రైతులకు రూ.15000 ఉపాధి కూలీలకు రూ.12 వేలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడి అందిస్తామని తెలిపారు. మిడ్జిల్ మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎండీ గౌస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అశోక్, ఎడ్ల శంకర్ , ప్రశాంత్ రెడ్డి, బంగారు, ఆదాం , వార్డు సభ్యులు ఉస్మాన్, బాలస్వామి, పర్వతాలు, సత్తయ్య, నాయకులు శివ,రామ్ గౌడ్,కృష్ణ,అంజి, శంకర్, లాలు, మల్లేష్, నరెందర్,తిరుపతి, లక్ష్మణ్, జంగయ్య, శేఖర్, కుమార్, బంగారు,, నర్సిహ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎదుగుదల చూసి ఓర్వలేక హత్యాయత్నం

బాలానగర్ : రాజకీయంగా ఎదుగుతున్న నన్ను హత్య చేయడానికి జడ్చర్ల సీఐ జంబులప్ప .మహేందర్ హత్య చేయడానికి పూనుకున్నారని సేవాలాల్ జాతీయ అధ్యక్షుడు శీను నాయక్ అన్నారు. గురువారం బాలా నగర్ మండల కేంద్రంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేందర్ అనే వ్యక్తి గతంలో తన సన్నితుడుగా ఉండి నేడు జడ్చర్ల సీఐ తో కలిసి హత్య చేయడానికి పూనుకున్నారని ఆయన సమావేశంలో ఆవేదన వ్యక్తం వెలిబుచ్చారు. గత నెల 28వ తేదీన హైదరాబాద్ నుంచి బాలానగర్ వస్తుండగా షాద్నగర్ వద్ద రెండు కోట్ల విలువ చేసే కా రును టిప్పర్ తో ఢీ కొట్టి పారిపోతుండగా కట్టలతో దాడి చేయడంతో ఆయన తన ప్రాణాన్ని అరచేతిలో పట్టుకొని పరుగులు తీసి ప్రాణాలను కాపాడు కున్నానని తెలిపారు. ఎన్నికల సమయంలో హత్య చేస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉంటారని షాద్నగర్లో హత్య చేయడానికి అన్నారు. వెంటనే తప్పించుకొని షాద్న గర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా తనని చంపడానికి వాళ్ళు నిశ్చయించుకున్నారని ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని ఎస్పీ కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు .ఆయన వెంట సభావాత్ దేవ్ సింగ్ రాథో డ్ విజయ్ పలువురు విలేకరుల సమావేశంలో ఉన్నారు.



నవతెలంగాణ
3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
శుక్రవారం | నవంబర్ 24,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌కు వాల్మీకుల మద్దతు



అలంపూర్ : ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి వాల్మీకులు మద్దతు ఇవ్వాలని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ చైర్మన్ చిన్ని కృష్ణయ్య నాయుడు పేర్కొన్నారు. గురువారం అలంపూర్ పట్టణంలో ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలిపేందుకుగాను 2015లో చల్లప్ప కమిటీ వేయడం జరిగిందని, చల్లప్ప కమిటీ కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదిక ఇచ్చిందని అన్నారు. వాల్మీకిలో నెక్స్ జాబితాలో చేర్చాలని బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు బీఆర్ఎస్ సుముఖంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అయిజ, అలంపూర్ చౌరస్తాలో 10 సెంట్లు భూమి కేటాయించి, కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం ఒక్కో భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసి భూమి పూజ చేసినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలో వాల్మీకులు దాదాపు 30 వేల మంది ఓటర్లు ఉన్నారని, బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ అధ్యక్షులు రమేష్ నాయుడు, మండల అధ్యక్షుడు శేషన్న నాయుడు, మండల ఉపాధ్యక్షులు మద్దిలేటి నాయుడు, దేవాలయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

• చిట్టెం చాణిక్యరెడ్డి



ఊట్కూర్ : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తనయుడు చిట్టెం చాణిక్యరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఊట్కూర్ ఉపసర్పంచ్ హిబాదుల్ రహిమాన్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, నాయకులు సుధాకర్ రెడ్డి, జగదీష్ గౌడ్, శివరామరాజు, వార్డ్ మెంబర్ సమీ, వెంకటేష్‌గౌడ్, హోటల్ కాలిక్,గంగాధర్, తరుణ్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



గట్టు /ధరూర్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య సమక్షంలో గట్టు మండలంలోని తుమ్మలచెరువుకు చెందిన బీఆర్ఎస్ నుంచి భావన, నర్సింహులు,చిన్న భావన,పెద్ద నరసింహ, పరుశ రాముడులతో పాటు 20 మంది కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కేటీదొడ్డి మండలంలోని నుంచి 50 మంది గువ్వల దిన్నె గ్రామానికి చెందిన మహిళలు, నాయకులు 100 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనేశ్వరి, మధు సూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, మద్దెలబండ వెంకటేష్, సద్దనోముపల్లి గోపాల్,అచ్చన్నగౌడ్, భువనేశ్వరి,మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, మద్దెలబండ వెంకటేష్, సద్దనోముపల్లి గోపాల్,అచ్చన్న గౌడ్ తదితరులు ఉన్నారు

అవకాశం ఇవ్వండి..

• గవినోళ్ల వెంకట్రామిరెడ్డి

ఊట్కూర్ : ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి గవినోళ్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఊట్కూర్ : అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని మండల కేంద్రమైన ఉట్కూరులో కాంగ్రెస్ యువ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మోహన్‌రెడ్డి , విఘ్నేశ్వర్‌రెడ్డి, బషీర్ సాబ్ , రవి కుమార్ , దత్తు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత





ధరూరు : ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అన్నారు. గురువారం గద్వాల నియోజకవర్గం పట్టణంలోని 11వ వార్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ వసీమ బేగం అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు ఆమెకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ. 500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సర్వీసు, ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ,ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, రూ. 4వేల నిరుద్యోగ భృతి,18 సంవత్సరాలు పై బడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రానిక్ స్కూటర్,గృహ లక్ష్మీ పథకం క్రింద ఎస్సీ, ఎస్టీ లకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిపేట్ శంకర్, మధుసూదన్‌బాబు, ఖలీల్, చంద్, ఖయ్యూం, గంజిపేట్ తిమ్మన్న, యూసుఫ్, నాగేంద్ర యాదవ్, ఖలీల్, తుమ్మల నరసింహులు, డీటీడీసీ నరసింహులు, భాస్కర్ యాదవ్, మజీద్, రాము, జహంగీర్, దినేష్, ఇలియాస్, జమల్, మధీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే గట్టు బీముడు, ఆయన సతీ మణి, కుమారులు , సీనియర్ సిటిజన్ నాయకులు మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ

గట్టు : కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి,గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, ఎస్.క్రిష్ణ,సత్యనారాయణ, రేపల్లె కృష్ణ,అమరావాయి కృష్ణారెడ్డి,నల్లారెడ్డి,సిపిఐ ఆంజనేయులు,టిజెఎస్ ఆలూరు ప్రకాష్ గౌడ్,టిడిపి గంజిపేట్ రాములు, బండ్ల రాజశేఖరరెడ్డి, శ్రీ దర్శన్ రెడ్డి జాతీయ కాంగ్రెస్. కేకేసి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల పల్లి రవి నాయుడు గారు గట్టు గౌస్, మా బాషా వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డను అభివృద్ధి చేసుకుందాం

• గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్





ధరూరు : నడిగడ్డను అభివృద్ధి చేసుకుందామని గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని ఇర్కిచేడు, కొండాపురం గ్రామాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఆయనకి గ్రామస్తులు పూలవర్షం కురిపించి ఘనస్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ రాజ్యాధికారం సాధించి నడిగడ్డను అభివృద్ధి చేసుకుందామన్నారు. నడిగడ్డ అభివృద్ధికోసం సింహం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న జిల్లా నాయకులు వెంకట్రా ములు, పరశు రాముడు,రంగస్వామి,అవ, కె.టి. దొడ్డి మండల నాయకులు విజయ్ కుమార్, అంజి,బీమన్ గౌడ్, దస్తగిరి గౌడ్, ఏసు, రాముడు, జ్ఞానేశ్వర్, ఉపేంద్ర, ఎల్లేష్,ధరూర్,గట్టు,మల్దకల్ మండలాల నాయకులు మరియు ఆయా గ్రామాల కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సతీమణి గొంగళ్ల సాహితమ్మ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం కొనసాగించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్‌కు గద్వాల ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లామహిళా నాయకురాలు రేణుక యాదవ్, ధరూర్‌మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి చిన్న తిప్పన్న,గ్రామ నాయకులు ఎల్లప్ప, గుడిసె శివన్న, మాలింగప్ప, ప్యాట్ల రాములు, రమేష్, దేవన్న, నాగేష్, మాబన్న, ఎల్లప్ప, నక్క, దొబ్బల హనుమంతు, బోరింగ్ మల్లేష్, మహేష్, లాలు ప్రసాద్,చిన్న దేవన్న, సురేష్, శివ కుమార్, బ్యారం శివన్న, బ్యారం రామకృష్ణ,సాంభన్న, సా యి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

• ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అయిజ : అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడును గెలిపించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కోరారు. గురువారం అయిజ మండలంలోని తుపత్రాల, మెడికొండ, పులికల్, రాజపురం, బైనపల్లే బింగి దొడ్డి, దేవ బండ,ఎట్లాస్‌పురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలోని కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, సంక్షేమ పథకాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. సారు కారు సర్కారు అనే నినాదంతో బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, ఏక్లాస్‌పురం నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

ఉండవల్లి : మండలంలోని అల్లంపూర్ వైపు వెళ్లే మార్గంలో ఎస్సై బాలరాజు సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం తనిఖీ నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మునగాలపాడు గ్రామం లోని మద్దిలేటి గౌడ్ మద్యం తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.5.9 లీటర్ల మద్యంను మోటార్ సైకిల్‌పై తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బర్రెలక్కపై దాడీ సరికాదు..

ఉండవల్లి : కొల్లాపురం స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కపై దాడీ చేయడం హేయమైన చర్య అని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పోటీలో నిలబడేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉందని, అధికారులు ఆమెకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఒక మహిళ పోటీ చేయడాన్ని అభినం దించాల్సింది పోయి ఇబ్బందులు పాలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ సమాజంలో 18ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ తమ ఇష్టమైన వ్యక్తికి ఓటు వేసుకునే హక్కుతో పాటు పోటీ చేసే హక్కు కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఎలక్షన్ అధికారులు ఆమెను స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే హక్కు కల్పించి భద్రత ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని వారన్నారు.

రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు తగవు

- ఎత్తం ఎంపీటీసీ సాయిని శ్రీనివాస్ రావు పై ఫైర్
- తీగలపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే.భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ -కోడేరు

రాజకీయ లబ్ధి కోసం అబద్దాలను సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన నిజాలు కావని తీగలపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కన్నారెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారము తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎత్తం గ్రామానికి చెందిన బీరం వెంకట్రాంరెడ్డి కూతురు ప్రస్తుతము హైదరాబాద్ కుకుట్ పల్లి శ్రీచైతన్య కాలేజీలో బైపిసి చదువుతున్నదని, వయసు లేని అమ్మాయికి వివాహం ఎలా అవుతుందని ఇది కూడా ఇంగిత జ్ఞానం లేకుండా సోషల్ మీడియాలో హల్చల్ చేయడం పద్ధతి కాదని ఎద్దేవా చేశారు.నా యొక్క కుమారుడైన రిషిత్ కుమార్ రెడ్డి డిసెంబర్ 4, 2022 సంవత్సరంలో బీరం వెంకట్రాంరెడ్డి దత్తత తీసుకున్న బీరం కృష్ణవేణి ని మా యొక్క కుమారుడు ప్రేమ వివాహము చేసుకున్నారని,కృష్ణవేణి మహిళలకు ప్రభుత్వం కల్పించిన ప్రకారంగా కళ్యాణ లక్ష్మి అప్లై చేసుకున్నదని వీరి పేరు మీదనే కల్యాణ లక్ష్మి వచ్చిందన్నారు. కానీ బీరం వెంకట్రాంరెడ్డి కూతురు ప్రవీణారెడ్డి పై కాదని సమాధానం చెప్పారు.ఇతను గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన బోరు మోటర్ ఎత్తం బస్టాండ్ లో వాటర్ ప్లాంట్ కు వాడుకొని తల్లిదండ్రుల పేరు పెట్టుకుని నేనే స్వంత ఖర్చులతో చేశానని అబద్ధపు మాటలు పలుకుతున్నారని అన్నారు. ఎప్పటికైనా నిజం నిర్భయంగా ఉంటుందని, అబద్ధం గాలిలో కలిసిపోతుందని ఎత్తం గ్రామ ఎంపీటీసీ సాయిని శ్రీనివాస్ రావును హెచ్చరించారు.నిజ నిజాలకు ఎక్కడికైనా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కే.శివారెడ్డి, మాజీ సర్పంచ్ నిరంజన్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి,బి.రమేష్,భాస్కర్ రెడ్డి,బి.సురేష్, బి.దుడుమయ్య,డి.రాములు, జి.రమేష్,శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు,మహేష్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులదే ప్రధాన భూమిక

నవతెలంగాణ- వనపర్తి

ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే ప్రధాన భూమిక ఉంటుందని వనపర్తి ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా అన్నారు. గురువారం కే.డి ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి సందర్శించారు. ఆరు తరగతి గదుల్లో వేరు వేరుగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు జరుగుచున్న శిక్షణ కార్యక్రమం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధనమైతే అది విజయవంతం కావడంలో పి. ఓ., ఎ.పి. ఒ లది కీలక పాత్ర ఉంటుందన్నారు. వారు ఎంత బాగా శిక్షణ పొందితే ఎన్నికలు అంత సజావుగా జరిగినట్లే అని చెప్పారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి. ప్యాట్ లను అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహించడం, క్లియర్ చేసి స్లిప్ లు తొలగించడం వంటివి ప్రధానంగా ఉంటాయని, వాటికి తోడు అన్ని రకాలైన ప్రోఫార్మాలను పూరించటం ఉంటుందన్నారు. అందుకే అణువంత అనుమానం ఉన్నా శిక్షణలోనే ఒకటికి పది సార్లు నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ వివరిస్తూ ప్రజలు చాలా నమ్మకంతో ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతిదీ ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని సూచించారు.అనంతరం పక్కనే పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేశన్ సెంటరు ను పరిశీలించారు. మహబూబ్ నగర్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించగా ఈ రోజు 5 ఓట్లు పోల్ అయ్యాయని సహాయ రిటర్నింగ్ అధికారి కిషన్ తెలిపారు.

ఈవీఎం వీవీ ప్యాట్ల కమీషనింగ్ ప్రారంభం

నవతెలంగాణ వనపర్తి

సోమవారం చిట్యాల ఏఎంసి వ్యవసాయ మార్కెట్ గోదాములో ఎన్నికల సెక్టోరియల్ అధికారులతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ముందు వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతిరావు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా సమక్షంలో ఈవీఎంల కమీషనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈసీఐ నిబంధనాల ప్రకారం ఈవియంలో రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రకారం క్రమ పద్దతిలో మ్యాచింగ్ చేసిన బ్యాచింగ్లను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచిన కంట్రోల్, యూనిట్ల, బ్యాలెట్ యూనిట్ల, వివి ప్యాట్ లను వీడియోగ్రఫీ ద్వారా తెరిచి ఈవీఎంలను ఈసీఐఎల్, బెల్ ఇంజనీర్ల తో ఈవీఎంల కమీషనింగ్ చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లో 28 సెక్టోరియల్ బృందాలకు, 28 రూట్ ల వారీగా ఈనెల 23,24 తేదీలలో కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూమ్లో భద్రపరుస్తారని తెలియజేశారు. అధికారులందరూ ఈవీఎం కమీషనింగ్ పై ఎలాంటి అనుమానం లేకుండా సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవ తెలంగాణ - నర్వ



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సభకు మక్తల్ నియోజకవర్గంలో పలు మండ లాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఆయా మండలాల అధ్యక్షుల,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. వివిధ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా జై తెలంగాణ జై కేటీఆర్ అంటూ నినాదాలు చేస్తూ మక్తల్‌కు తరలి వెళ్లినట్లు మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు తెలి పారు.ఇందులో భాగంగా నర్వ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు కేటీఆర్ సభకు భారీగా తరలివెళ్లారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కారు పార్టీకి ఎదురీత తప్పడం లేదు.12 స్థానాలలోనూ.. గట్టి పోటీ ఎదురుకుంటుంది. ముఖ్యంగా బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉన్నా...కల్వకుర్తి, మహబూబ్‌నగర్, గద్వాల వంటి ప్రాంతాలలో బీజేపీ ప్రభావం ప్రభావం వల్ల త్రిముఖ పోటీ ఏర్పడింది. నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉన్నా..బీఎస్పీ, జనసేనలు రంగంలో ఉన్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల నుండి మర్రిజనార్ధన్‌రెడ్డి, రాజేష్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. ఇక్కడి నుండి బీఎస్పీ నుంచి కొత్తపల్లి కుమార్ పోటీ నిలవగా జనసేన నుండి లక్ష్మణ్‌గౌడ్ మాత్రం బీజేపీ మద్దతుతో బరిలో నిలిచింది. జాతీయ పార్టీయేగాక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, జనసేన పార్టీ ప్రచారానికి కలిసి రావడంలేదు. ముఖ్యంగా ఒప్పంద నియ మాలను ఉల్లంగించడంలో బీజేపీ తర్వాతనే ఎవరైనా వస్తారని జనసేన నాయకులు అంటున్నారు. అచ్చంపేట నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గువ్వల బాలరాజు పోటీ పడుతుండగా వంశీకృష్ణ కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచారు. ఇక్కడ గువ్వల బాలరాజుకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి.ఏ వూరికి వెల్లినా.. వంశీకృష్ణకు జన నీరాజనాలు పడుతున్నారు. కల్వకుర్తి నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా జైపాల్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బరిలో నిలిచారు. ఇక్కడ బీజేపి నుండి ఆచారీ నిలిచారు. ఈయన ఇప్పటికే ఐదు సార్లు పోటీ చేసి ఓడిపోయారన్న సానుబూతి ఉన్నా.. బీసి హోదాలో డిల్లీలో ఉన్న ఆచారీకి ఈసారి ఎదురు దెబ్బ తప్పదు. అయితే బీజేపి ఓట్ల చీలిక ఎవరికి ఓటమికి కారణమౌతుంతో చూడాలి. కొల్లాపూర్ నుంచి బీఆర్ఎస్ అబ్యర్థిగా వంశవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి జూపల్లి కృష్ణారావు బరిలో నిలిచారు. వీరి మద్య గట్టి పోటీ నెలకొన్నది. అయితే ఇక్కడి నుంచి నిరుద్యోగ యువతి బర్రెలక్క (శీరీష) బరిలో నిలచారు. బీజేపి సైతం పోటీ ఉండగా చతుర్మఖ పోటీలో కాంగ్రెస్ గెలిచే అవకాశా లున్నాయి. ఇక వనపర్తి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సింగిరెడ్డి నీరంజన్‌రెడ్డి , కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీపీ మేఘారెడ్డి పోటీ చేస్తున్నారు. వీరి మద్య పోటీ ఉంటుంది.బీజేపి సైతం రంగంలో ఉన్నా..పోటీ నామ మాత్రమే.ఇక్కడ సైలెంట్ ఓటు బాగా పనిచేసే అవకాశాలు ఉన్నాయి. గెలుపు కోసం నీరంజన్‌రెడ్డి గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సర్వత్రా మేఘారెడ్డి గెలుస్తాడనే ప్రచారం ఉంది. ఇక గద్వాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యరిక్థగా సరిత తిరుపతయ్యలు పోటీ పడుతున్నారు. బీజేపి నుంచి శివ బరిలో నిలిచారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉన్నా.. బిజేపికి వచ్చే ఓట్ల మీదనే వీరి గెలుపోటమలు ఆధారపడి ఉన్నాయి. ఇక అలంపూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయుడు, కాంగ్రెస్ అభ్యర్థిగా సంపత్‌కుమార్ బరిలో నిలిచారు. ఇక్కడ విజయుడు తరపున ఎమ్మెల్సీ చల్లా వెంకట్‌రాంరెడ్డి ప్రచారం చేస్తున్నారు. అయినా కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ మంద జగన్నాథం ప్రచారం చేస్తున్నారు. ఏఐసీసీ మెంబరుగా సంపత్‌కుమార్‌కు మంచి పేరు ఉంది. ఇక్కడి నుంచి బీఎస్పీ తరపున ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తమ్ముడు బరిలో నిలిచారు.ఓట్లు చీలిపోయే అవకాశాలు ఉన్నందున విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.

ప్రజలను మోసం చేయడానికే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు : ఎస్ఆర్‌రెడ్డి





నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 మరియు 13 వార్డులలో గురువారం నారాయణపేట నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ఆర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి, కూతురు నందికా రెడ్డి మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జాతరకు వెళ్లి జాతర చూసుకుని మనం ఏవిధంగా అయితే ఇంటికి తిరుగు ముఖం పడతామో అదే మాదిరిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలలో వచ్చి వెళ్ళిపోతారని అన్నారు. ఎన్నికల తర్వాత వెతికినను కూడా కనిపించరని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి వార్డులలో ఎంతో అభివృద్ధి పనులు ఎస్ఆర్ రెడ్డి చేయించారని, ఈసారి అవకాశం ఇవ్వండి ఇంకా అభివృద్ధి పరుస్తారని అన్నారు. బ్యాలెట్ నమూనాను చూయించి నాలుగో నంబరు కారు గుర్తుకు ఓటు వేసి ఎస్ఆర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నందికారెడ్డి ప్రజలను కోరారు. కెసిఆర్ హయాంలో రైతులకు రైతు బీమా, రైతు బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వృద్ధులకు పెన్షన్లు, గురుకుల పాఠశాలలు ఎన్నో పనులు చేశారని ఈసారి అవకాశం ఇవ్వండి అని కోరారు. నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో గురువారం ఎస్ ఆర్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలు ప్రవేశపెట్టారని, ప్రజలకు 6 గ్యారెంటీలని మభ్యపెడుతున్నారని అన్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఐదు పథకాలు చెప్పి ఇదివరకును నెరవేర్చలేదని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎవరు మోసపోకూడదని కాంగ్రెస్ మాయమాటలకు బలి కారాదని పిలుపునిచ్చారు. నంబర్ నాలుగు కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఎస్ఆర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎస్ఆర్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు దామరగిద్ద మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలని కోరారు.

'కల్వకుర్తి అభివృద్ధి చెందాలంటే కసిరెడ్డిని గెలిపించండి '





నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి కసిరెడ్డి మాధవి విజ్ఞప్తి చేశారు. తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం స్థానిక మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను వివరించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించి నియోజక వర్గంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించిన ఘనత కసిరెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజక వర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని తెలిపారు. పాలమూరు ఎత్తి పోతల పథకాన్ని పూర్తి చేయించి నియోజక వర్గం లోని ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు ప్రతినెల మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ఇస్తామని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని చెప్పారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. రైతుబంధు, రుణమాఫీ పథకాలను సక్రమంగా అమలు చేసి రైతులకు మేలు చేస్తామని చెప్పారు. అభివృద్ధిని విస్మరించి పైరవీలు చేసే నాయకులకు ఓట్లు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి విషయంలో పూర్తిగా వెనకబడి పోతుందని ఆమె అన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి రావడం జరిగిందని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులు మరోసారి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు.

అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

- ఆడబిడ్డ పెండ్లికి లక్ష రూపాయలు తులం బంగారం
- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి, పెద్ద వేములోని బావి, గడ్డమీది తండా, ఏలుగు రాళ్ల తండా తదితర గ్రామాలలో గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరాగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కసిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి పార్టీలు అధికారంలో ఉండి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. మరోసారి వారికి ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి విషయంలో పూర్తిగా వెనకబడిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ఆడ కూతురు పెళ్లికి లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఆయనకు మరోసారి ఓటు వేస్తే ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదని అన్నారు. బిజెపి అభ్యర్థి ఆచారి ప్రతిసారి ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చి దొంగ ఏడుపులతో ఓట్లు పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.



బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్
బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.సింగోటం గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని,బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తారని తెలిపారు. ఆసరా పెన్షన్లు దశలవారీగా రూ.5016 వరకు పెంపు, రైతుబంధు సాయం రూ.16,000వేలకు పెంపు, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు నెలకు రూ .3000 భృతి,400 రూపాయలకే గ్యాస్ సిలెండర్ పథకం, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలకు పెంపు,పేదలకు ఇళ్ల స్థలాలు.. మొదలైన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తారని..అందుకే కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచిలా తెలంగాణ పాలన, పథకాలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

దేశానికి దిక్సూచి ఇలా తెలంగాణ పాలనా పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వనపర్తి నియోజకవర్గ వీఆర్ఏ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంతో పాటు వెనక్కి తండా, ముందరి తండా, కర్నె తండా, ఆముదం బండ తండా, షాపూర్,, మానాజిపేట, మల్కాపూర్, దొంతికుంట తండా, రుక్కనపల్లి తండా, కోతులకుంట తండా, జగ్గయిపల్లి, సూరాయిపల్లి, ఉప్పరిపల్లి, సోలిపూర్ గ్రామాలల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తెలంగాణ సాధించిన విజయాలను ప్రజల ముందు పెట్టామన్నారు. దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల వారు తెలంగాణ అభివృద్ధి చూసి ఆశ్చర్యపోతున్నారని, పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అడుగుతున్నారన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగునీటి పథకాలపై అధ్యయనం చేస్తున్నారన్నారు. తెలంగాణ వ్యవసాయాన్ని అందరి ఆశీస్సులతో దేశంలో ముందు వరసలో నిలబెట్టామన్నారు. ఆ రోజులలో కరెంట్ కష్టాలు, వ్యవసాయ బాధలు, వలసలు, పింఛన్ కోసం ఎదురుచూసే పరిస్థితులను ఒకసారి గుర్తుచేసుకుంటే తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఎంత మార్పు వచ్చిందో అర్థం అవుతుందన్నారు. తాను చెప్పే మాటలో సత్యం, దర్మం ఉంటేనే నాకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పెరిగింది కాబట్టి సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టామన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరిగినందుకు రైతుబంధు దశలవారీగా రూ.16 వేలకు పెంచుతున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మండల కేంద్రాలలో నిర్మిస్తున్నామన్నారు. కాంగ్రెస్ వాళ్ల ఆనాడు కరెంట్, సాగునీళ్ల, అన్ని రకాల వసతులు కల్పించి ఉండి ఉంటే తెలంగాణ ఉద్యమం ఎందుకు చేయాల్సి వస్తుండేదన్నారు. అంత మంది అమరవీరులు ఆత్మ బలిదానాలు ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందో ఒకసారి ఆలోచించాలన్నారు. గృహలక్ష్మి పథకంను అర్హులైన వారందరికీ అమలు చేస్తామన్నారు. 2014 కన్నా ముందు 10 ఏండ్లు కాంగ్రెస్ పాలనే .. ఆనాటి కాంగ్రెస్ హయాంలో కేవలం 24 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లలో 1లక్ష 62 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పారిశ్రామిక రంగంలో 16 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. నిజాలు చెప్పకుండా అబద్దాలను ప్రజలకు చెబుతూ ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చిన్న జిల్లాలు అయితే ప్రజలకు మంచి పరిపాలన అందుతుందని చిన్న జిల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 46 జీవో ప్రకారంగా ప్రస్తుతం తాత్కాలికంగా ఇబ్బంది అయిన భవిష్యత్తు లో మంచి జరుగుతుందన్నారు. ఏదయినా ఒట్టిగా రాదు కష్టపడితే వస్తుందన్నారు. పింఛన్, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతుభీమా, ప్రతి ఇంటికి మంచి నీళ్ల, రోడ్లు, ఇలాంటివి కాంగ్రెస్ వాళ్ల ఎందుకు ఇవ్వలేకపోయారన్నారు. ఇప్పుడు ఒక్కసారి అవకాశం ఇవ్వమని ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ప్రచార కార్యక్రమాల్లో ఎంపిపి కృష్ణ నాయక్, నాయకుడు నాగం తిరుపతి రెడ్డి, గ్రామాల తండాల సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల తర్వాత జూపల్లిపై విచారణ తప్పదు

- కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ - వీపనగండ్ల

శాసనసభ ఎన్నికల తర్వాత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పై సిబిఐ విచారణ తప్పదని కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. వీపనగండ్ల మండలంలోని, సంపత్ రావు పల్లి, వల్లభాపురం తండా, వల్లభాపురం గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయా గ్రామాలలో భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు తరలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ లో 19 సంవత్సరాలుగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పాలనలో దొడ్డి దారిన అక్రమంగా డబ్బు సంపాదించుకోవడం జరిగిందన్నారు. దేవాలయ భూములను, వివాద స్థల భూములను, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి బ్యాంకులో కుదువ పెట్టి కోట్ల రూపాయలు బ్యాంకు డ్రా చేయడం జరిగిందని ఆరోపించారు. ఎన్నికలు అయిన తర్వాత మాజీ మంత్రి జూపల్లి పై సిబిఐ విచారణ చేయించడం జరుగుతుందని అన్నారు. మా నాన్న కాంట్రాక్టు పనులు చేసేవారని అందులో భాగంగానే సింగోటం బ్రిడ్జి నిర్మాణం పనులు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో పనుల్లో నష్టం వాటిలిందని నష్టపరిహారం చెల్లించాలని, హైకోర్టు, సుప్రీంకోర్టులో దాఖలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల వనపర్తి జిల్లా డైరెక్టర్ దేవేందర్ యాదవ్ దేవేందర్ యాదవ్, మాదాసి కురుమ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్, చిన్నంబావి మండల రైతు బంధు అధ్యక్షులు రైతుబంధు అధ్యక్ష డు మధు, ఎంపీపీ కమలేశ్వరరావు, సర్పంచులు రామేశ్వరరావు, అంజయ్య నాయక్, గోపాల్ దీన్నే సర్పంచ్ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ కురుమయ్య, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, డైరెక్టర్ భాస్కర్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, వేణుమాధవ్ రెడ్డి, మౌలాలి ,బాలచందర్, బిక్షపతి, జగదీశ్వర్, ఎల్ల స్వామి, ఆంజనేయులు తేజ రెడ్డి ,సాయిరాం, రామకృష్ణ, ఆంజనేయులు, కోటి ,రాముడు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో బీఆర్ఎస్ ర్యాలీ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండలంలోని పలు గిరిజన తండాలలో జిల్లా మార్కెట్ డైరెక్టర్ హుసేని ఆధ్వర్యంలో గిరిజన నాయకులు కార్యకర్తలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాత పుల్లగిరి పంచాయతీ పరిధిలోని తుమ్మలకుంట తండా కోడావత్ తాండ అమ్రు నాయక్ గుంత తండా బండమీది చంద్రాయన్ పల్లి తండాలలోనీ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్త చింతగట్టు తాండ నుంచి ర్యాలీ ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డికి గెలిపించాలని గిరిజనులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గడపగడప తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గత తొమ్మిది ఏళ్లుగా ప్రతి ఇంటిలో ఏదో ఒక ప్రభుత్వ పథకం అందిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆడపిల్లలకు సొంత ఖర్చులతో పెళ్లిళ్లు చేశారన్నారు. ఎమ్మెల్యే ను గెలిపిస్తే తండాల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఆయా తాండాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ హుసేని సీనియర్ నాయకులు జెట్టి వెంకటేష్ సర్పంచులు హర్యానాయక్ రవి నాయక్ స్థానిక నాయకులు పాండు నాయక్ రమేష్ నాయక్ శ్రీను నాయక్ పార్టీకి చెందిన యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

25 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



వనపర్తి : పోలింగ్ రోజున ఎన్నికల విధులు నిర్వహించే ఇతర నియోజకవర్గాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకునేందుకు వనపర్తి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో నవంబర్ 23 కే తేది నుండి నవంబర్ 25 వరకు కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఓటింగ్ ఫేసిలిటేశన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గంలో ఉద్యోగం చేస్తూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, పోలీస్ సిబ్బందికి నవంబర్ 25 నుండి 27 వరకు వనపర్తి ఐ.డి. ఒ.సి లోని రూం నెంబర్ 2 లో ఓటింగ్ ఫసిలిటేశన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర విధుల్లో ఉండే సిబ్బందికి నవంబర్ 25 నుండి 27 వరకు ఐ.డి. ఒ.సి. రూం నెంబర్ 10 లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే విధంగా ఐ.డి. ఒ.సి లోని రూం నెంబర్ 10 లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు , పార్టీ నాయకులు నాగర్ కర్నూలు ఎమ్మెల్యేగా మరొకసారి మర్రి జనార్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మరోసారి బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని సంక్షేమ పథకాలను కొనసాగాలంటే కెసిఆర్ ప్రభుత్వం రావాలని వారు కోరారు.



ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పెట్రోల్ రాములు, నరసింహ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యం, పి రాము నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోనీ చౌదర్పల్లి అన్నారం పోల్కంపల్లి సర్వారెడ్డిపల్లి గ్రామాలలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ గౌరమ్మ మండల ఉపాధ్యక్షులు తవిటి నాగేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలల్లో గడప గడప తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూసి జనాలు నీరాజనాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లయ్య వెంకటేశ్వరరావు భరత్ భూషణ్ రావు సత్యం అంకు సురేందర్ లక్ష్మణ్ కుర్మయ్య వెంకటయ్య టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ- కోడేరు

కోడేరు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ కు ఓటు వేసి జూపల్లి కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, జగదీశ్వరరావు, మేస్త్రి కురుమయ్య, శాంతయ్య, మిద్దె రామకృష్ణ, ఆదిరాజు, శరత్, వెంకటస్వామి తదితరులున్నారు.

ఘనంగా సత్య సాయి జయంతి

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం తిప్పాపూర్ గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా మందిర్లో ప్రతి సంవత్సరం సత్య సాయిబాబా జయంతీని సత్యసాయి బాబా చైర్మన్ పెద్ద మహావీర్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దల, యువకుల సహకారంతో 600 మందికి పైగా అన్నదాన చేశామన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీపీ హాజరు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చెన్నపురావు పల్లి గ్రామఎంపీటీసీ రమాదేవి- రామాంచంద్రయ్య దంపతుల ఆహ్వాన మేరకు గురువారం పెద్ద పెళ్లి పివిఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులైన గీత - రవికుమార్ కు అక్షింతలు వేసి ఆశీర్వదిం చారు. ఆయన వెంట పెద్దకొత్తపల్లి జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య, పెద్దకొత్తపల్లి డి శ్రీనివాస్ యాదవ్, పెద్ద కార్పాముల గ్రామ ఎంపీటీసీ కావాలి అంజనేయులు, మారేడు దీన్నే గ్రామ మాజీ సర్పంచ్ అరవింద్, నక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

కోడేరు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని వారు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు అవ్వాలని వారు సూచించారు.

ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన కాసోజు జంగచారి అనారోగ్యంతో మృతి చెందారు.జంగ చారి కుటుంబాన్ని జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ గురువారం రాత్రి పరామర్శించి ఓదార్చారు. జంగ చారి మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ , శంకర్, పర్వతాలు, జంగయ్య, అనంత రాములు ఉన్నారు.

జూపల్లి గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేద్దాం

ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. గురు వారం మండల పరిధిలోని మరికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పార్టీ సీనియర్ నాయకులు భీరం చంద్రా రెడ్డి, భీరం రవి రెడ్డి, కాకం శ్రీరాములు తో పాటు 20 మంది కార్యకర్తలు ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అదికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని గుర్తించారని, అలా గే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృష్ణారావు గుర్తు అయిన చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని



గెలిపించు కొనేందుకు కంకణబద్ధులై పని చేయాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గత ఎన్నికలలో జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేసిన ముఖ్యనాయకులు కసిరెడ్డి జైపాల్ రెడ్డి బీఆర్ఎస్ , దళిత సంఘం రాష్ట అధ్యక్షులు తైలి బాలస్వామి ఆ పార్టీల కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. డా.వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక నాయకుడు డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండలఅధ్యక్షులు కట్ట, అనంత రెడీ,జడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి,ఎంపిపి అరుణ నర్సింహా రెడీ, రంజేందర్ ,జగన్ మోహన్ రెడ్డి, ఎంపిటిసి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ తండా కు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు పాత్లవత్ రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం సర్పంచ్ భూపతి రెడ్డి , సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాజు నాయక్ , వినోద్ లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసి రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తానని అన్నారు. రాచూర్ తండాలో అందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ కుమార్ నాయక్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి నాయక్ , కాంగ్రెస్‌నాయకులు పుల్లయ్య, నారాయణ, పాండు , నర్సింగ్ , బాబా పాల్గొన్నారు.



బీఎస్పీ పార్టీని గెలిపించాలి



నవతెలంగాణ- తెలకపల్లి

బీఎస్పీ పార్టీని గెలిపించి బహుజనుల సత్తా చాటాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో బిఎస్పి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ పాల్గొని ఈ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బీఎస్పీ మహిళా కన్వీనర్ సృజన, అసెంబ్లీ ఇన్చార్జి మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, మండల అధ్యక్షులు ఆర్కే శివశంకర్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు భీమ్బాగ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని వెలుమల్లపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గెల్వాల్ రావు బసవలింగప్ప మాట్లాడుతూ మాట నిలబెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం మనకు వద్దన్నారు. కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మేలు జరుగుతుందని వారు తెలిపారు . గువ్వల బాలరాజు ఓడిపోతానని భయంతో డ్రామాలు ఆడుతున్నారు. ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని సూచించారు. 10 యేండ్ల పాలనలో కేజీ టు పీజీ దళిత బంధు, బీసీ బందు ,రుణమాఫీ, మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ లు, ఇంటికో ఉద్యోగం ఏమి కూడా రాలేదని వారు విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు.



అచ్చంపేటలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీని, వంశీకృష్ణ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జనార్ధన్, ఖయ్యూం ,యూసుఫ్ ,ఉడుత మల్లేష్ అంజి, రాజు, మోహన్, ఇరటి మల్లేష్, తదితరులు ఉన్నారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

పార్టీలతో ప్రజల చదరంగం



ఆత్మకూరు : ప్రస్తుతం నిర్వహించబోయే శాసన సభ్యుల ఎన్నికలు జరుగుతున్నాయి.. అయితే వివిధ నియోజకవర్గాల్లో వివిధ పార్టీలలో ప్రజలు ఒక పార్టీ నుంచి మరొకపార్టీకి మారుతున్నారు.. దీన్ని బట్టి చూస్తే పార్టీలతో ప్రజలు చదరంగం మాడుతున్నారు. పార్టీల అభిమానాలు, సిద్ధాంతాలు కనుమరుగవుతున్నాయి.. వ్యక్తిగత రాజకీయాలు పెరిగిపోయిన పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి ఉండటం ఎక్కడ పార్టీ సిద్ధాంతంలో ప్రజలు నిలబడి ఉండటం కనిపించడం లేదు, అంత నిలువెత్తున స్వార్థమే పాకి పోతుం. కొందరు వివిధ పార్టీలలో సరైన స్థానం కల్పించలేదని, మరికొందరు వ్యక్తిగత కారణాలతో ,కొందరు వ్యక్తిగత కక్షలతో పాటు ఉన్నారు. మరి కొందరు కుల సంఘాలతో చేరడం మరికొందరు వివిధ పార్టీల హామీలతో ఆశలు కల్పించడంతో ఒక పార్టీ నుండి ఒక పార్టీకి మారుతున్నారు. కొందరు పార్టీలో సముచిత స్థానం దక్కలేదని మరికొందరు పదవులు దక్కే అవకాశం ఆశించి ,నాయకులు తమ అభిమానం ప్రజలను వివిధ పార్టీలను చేర్పిస్తున్నారు. సామాన్య ప్రజలు మా నాయకుడు చెప్పినట్లు కదా అని వెళ్లిపోతున్నారు .కొందరు ఉదయం ఒక పార్టీలో చేరిన తర్వాత అట్టి విషయం తెలుసుకున్న అవతల పార్టీ వారు తిరిగి సాయంత్రం వరకు తిరిగి పార్టీలోకి చేర్పించుకుంటున్నారు .ఈ విధంగా పార్టీలలో ప్రజల చదరంగం నడుస్తున్నది. దీంతో వివిధ పార్టీల ముఖ్య నాయకులకు, సర్వే చేసేవారికి కచ్చితత్వం కష్టమవుతున్నది.



సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

వీపనగండ్ల : మిర్యాల గూడ నియోజకవర్గ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి జూలకం టి రంగారెడ్డి నీ గెలిపించాలని కోరుతూ మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ,సీతాపురం కాలనీలో వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) నాయకులు, అభ్యర్థి కోడలు దివ్యతోపాటు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజల పక్షాన సమస్యల కోసం నిలిచి పోరాడే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులను శాసనసభకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గం ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నిరం తరం ప్రజల పక్షాన ఉండి పోరాటం చేయడం జరిగిందని చట్ట సభల్లో ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం ఓట్లు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులు చట్టసభల్లో ఉంటే పేద ప్రజలకు రైతాంగానికి , కార్మికులకు అసంఘటిత కార్మికులకు, వ్యవసాయ కూలీలకు, మేలు జరిగే చట్టాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సూర్యవంశం రాము, సీపీఐ(ఎం) నాయకులు ఆది, సాయి లీల,మిర్యాల గూడ సీపీఐ(ఎం) పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు : సీఐ

మదనాపురం : జరగనున్న ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సీఐ రత్నం అన్నారు. మదనాపురంతో పాటు అజ్జకొల్లు,దుప్పల్లి గ్రామంలో గురువారం నాడు కేంద్ర బలగాలతో కవాత్తు చేపట్టి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి, ఐటీబీపీ ఇన్ స్పెక్టర్ సురేష్, సర్పంచులు రామ్ నారాయణ, వాకిట బ్రహ్మయ్య సత్యం, శివశంకర్,ఐటీబిపికేంద్రబలగాల సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వీపనగండ్ల : కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు బొల్లారం, కల్వరాల. పుల్గర్ చర్ల , గోవర్ధ నగిరి పలు గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లారం గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు అభివృద్ధి చెందాలంటే మరో మారు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని అదేవిధంగా కొల్లాపూర్ లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ పానగల్ సింగల్ విండో చైర్మన్ రవీందర్ రెడ్డి తూముకుంట ఎంపీటీసీ రాము బి ఆర్ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, బాబు రెడ్డి, ఎండీ సర్దార్, దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మౌ లాలీ, వేణుమాధవ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి,అశోక్ రెడ్డి,కృష్ణయ్య, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి



వీపనగండ్ల : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి అన్నారు కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు బొల్లారం, కల్వరాల. పుల్గర్చర్ల , గోవర్ధనగిరి, సంగినేనిపల్లి, గ్రామాలలో కొల్లా పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహి ంచారు ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గం మాజీ మంత్రి హయాంలోనే గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు గ్రామాలకు బీటీ రోడ్లు త్రాగునీరు రైతులకు సాగునీరు అందించడం జరిగిందని ఎన్నో సంక్షేమ పథ కాలు గతంలో ప్రవేశపెట్టి అమలు చేసిన జరిగిందన్నారు 30 తారీఖున నిర్వహించే ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓట్లు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, మండల నాయకులు రఘునాథ్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, అఖిల్, నరసింహ ,వెంకటేష్ సత్యనారాయణ గౌడ్, ఎస్ రవీందర్ రెడ్డి, కావలి మహేష్ ,వెంకటరెడ్డి, వైయస్ వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి



మిడ్జిల్ : తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న పేదలందరికి కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని పేదల సంక్షేమం కోసం బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని, పనిచేసిన ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని బీఆర్ ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి అన్నారు. జడ్చర్ల బీఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా మిడ్జిల్ వాడియాల గ్రామంలో స్థానిక నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకం రాజకీయాల కతీతంగా ప్రతి ఇంటికి అందించిన ఘనత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కే దక్కిందని తెలిపారు. జడ్చర్ల గడ్డపై లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుచ్చయ్య శ్రీనివాసులు జగన్ గౌడ్, గోపాలు ,సుకుమార్ ,వెంకటయ్య ,రవీందర్, మంగలి నరసింహ, రవికుమార్, రాము, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల సీయూ బీయూ, వీవీ ప్యాట్ ల కు కమిషనింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఎన్నికల అధికారి , కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. గురువారం అలంపూర్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఈవీఎం ఇంజినీర్లతో కలిసి కమిషనింగ్ చేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ.ఓచ, ఏపీఓ లు 31 సెక్టోరియల్ ప్రకారం 31 టేబుల్ ఏర్పాటు చేసి పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటికి సంబంధించిన 362 కంట్రోల్ యూనిట్లు 362 బ్యాలెట్ యూనిట్లు కమిషనింగ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు 400 మంది సిబ్బంది కమిషనింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. వీవీప్యాట్లను హారిజంటల్ మోడ్లో ఉంచాలని సూచించారు. ఈవీఎంల పంపిణీ రోజు ఎన్నికల సిబ్బంది కి భోజనం, తాగునీరు సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మానవపాడు జెడ్పీహెచ్ఎస్‌లో పోలింగ్ బూత్ నెంబర్ 216 నుంచి 220 వరకు కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, ర్యాంపులు తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలన్నారు. బీఎల్వోలు ఓటర్ స్లిప్పులను అన్ని పంపిణీ చేశారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పంపిణీ కానీ స్లిప్పులను వారి మొబైల్ లకు ఫోన్ చేసి స్లిప్పులు అందజేయాలని ఆదేశించారు. అనంతరం కొండాపూర్ జెడ్పీహై స్కూల్ లోని 34,35 పోలింగ్‌కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, ఎస్డీసీ సుబ్రహ్మణ్యం, ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, బీఎల్వోలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ధ్యేయం

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి





మరికల్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండకేంద్రంతో పాటు మండలంలోని అప్పంపల్లి, పల్లె గడ్డ, ఎల్లిగండ్ల, పెద్ద చింతకుంట, ఇబ్రహీం పట్నం తదితర గ్రామాలలో ప్రచారం చేశారు.తొలిసారి ఆయా గ్రామాలకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణికారెడ్డిని పూలు, మంగళారతులతో, బ్యాండ్ బజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలో అరులైన ప్రతి ఒకరికి చేయూత రూ.4000 వేలు, యువ వికాసం, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, విద్య భరోసా కార్డు, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా కింద, రైతులకు 15000 వేల రూపాయలు, కౌలు, రైతుకు ఎకరానికి రూ.12000లు అందిస్తున్నట్లు తెలిపారు. రూ.500 లకు సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. అసైన్ భూములకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజల కోసం వ్యక్తిగా కాదు.. ఓ శక్తిగా పనిచేస్తానని అన్నారు. చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల సీనియర్ జిల్లా నాయకురాలు విన్నతమ్మ, అప్పంపల్లి వెంకట్రామిరెడ్డి, జయ సింహారెడ్డి ,రాకొండ మాజీ సర్పంచ్ నరహరి, మండల అధ్యక్షులు బెలగంధి వీరన్న గొల్ల కృష్ణయ్య సూర్య మోహన్ రెడ్డి, అంజలి రెడ్డి, జె మల్లయ్య యువకుమండలి ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ కె నాగరాజు, రామకృష్ణారెడ్డి, గోరకజా, కేడీఆర్ , భూ సంరక్షణ కమిటీ సభ్యులు, మహిళలు, మండల పరిధిలోని వివిధ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆత్మ గౌరవాన్ని గెలిపించుకుందాం

• మాజీ ఎంపీ మంద జగన్నాథం



అలంపూర్ : ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న అలంపూర్ నియోజ కవర్గంలో దళిత బహుజనుల ఆత్మగౌ రవాన్ని నిలబెట్టుకో వాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించా లని మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు. గురువారం అలంపూర్ పట్టణంలోని తెలం గాణ టూరిజంవద్ద కర్ణాటక ఎమ్మెల్యే రఘుమూర్తితో కలిసి విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తన ఆధిపత్యాన్ని చలాయించేందుకుగాను చదువురాని నియో జకవర్గ సమస్యలపై మాట్లాడలేని వ్యక్తిని ఎమ్మెల్యేగా పోటీ చేయి చారని, సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అబ్రహంకు టికెట్ ఎందుకు ఇవ్వలేదని, బీఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థి ఎంపికలో సరైన నిర్ణయం తీసు కోలేదని అన్నారు.తాను ఎంపీగా ఉండి తెలంగాణ పోరాటం చేశానని, తెలంగాణ ఏర్పాటు కోసం పార్లమె ంటులో ఆంధ్ర ఎంపీలతో కొట్లాడానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని, అబ్రహం, సంపత్ కుమార్ ఎమ్మెల్యే లుగా ఉండి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు.చల్లా వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉండి ఏమి చేయ లేదని విమర్శించారు. తుమ్మిళ్ల రిజర్వాయర్లు పూర్తి కావాలన్నా బస్సుడిపో ఏర్పాటు చేయాలన్న, నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి కావాలంటే విద్యావంతుడైన, సమస్యలపై అవగాహన ఉన్న సంపత్‌కుమార్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనాథ్, ఇస్మాయిల్, మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, మహేష్ గౌడ్, నర్సన్ గౌడ్, ముస్తఫా, మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము, పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

• ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

ధరూరు : అభివృద్ధిని చూసి ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డిమండలంలోని గువ్వలదిన్నె గ్రామంలో బీఆర్ఎస్ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్య టించి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్లిందని అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఈ నెల 30న సీఎంగా కేసీఆర్‌ని, ఎమ్మెల్యేగా తనను గెలి పించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు,బీఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, సర్పంచ్ మహాదేవి, బీ ఆర్ఎస్ మండల అధ్య క్షుడు ఉరుకుందు, రైతుబంధు సమితి అధ్యక్షుడు హను మంతు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంజ నేయులు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,,రాజేష్ చంద్రశేఖర్, గోపి, యూత్‌మండల అధ్యక్షుడుశేఖర్‌రెడ్డి,నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి..

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.



ధరూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను చైతన్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన లబ్ధిదారులను ప్రచారంలో భాగస్వాములను చేసుకొని ముందుకు సాగాలన్నారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం వస్తుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు హ్యాట్రిక్ సీఎం ఉంటారనే విషయాలను ఓటర్లకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేగా తనను మరోసారి గెలిపిస్తే, మరింత అభివృద్ధి చేస్తాననే విషయాలను ప్రచారంలో చెప్పాలని బూత్‌స్థాయి నాయకులకు వివరించారు. గ్రామాలలో వార్డుల వారీగా కమిటీలు వేసుకుని ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న మోసపూరిత ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.



కాంగ్రెస్‌కి వంద సీట్లు ఖాయం

• ఏఐసీసీ కార్యదర్శి మల్లు రవి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మాజీ ఎంపీ మల్లు రవి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 90 నుంచి 100సీట్లు రావడం ఖాయమన్నారు. రాష్ట్రం లో రాక్షసపాలన పోయి మంచిపాలన వస్తుం దన్నారు. రజాకార్ల పాలనను గుర్తుచేసే విధంగా బీఆర్ఎస్ పాలన కొనసాగు తోందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీని తప్పించ డానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నరకా సుర వదా అవుతుందని, ఆ రోజే దీపావళి జరుపు కోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్‌పార్టీ హయాంలో ఇరిగేషన్ అభి వృద్ధి జరిగిందని నాగార్జున్ సాగర్, శ్రీశైలం, జూరాల, నెట్టంపాడు, ర్యాలంపాడు, ద్యాగదొడ్డి, నాగర్ దొడ్డి, తాటికుంట, తూంకుంట రిజర్వాయర్ ప్రాజెక్టులన్ని కూడా కాంగ్రెస్ ప్రభు త్వమే చేపట్టి ందన్నారు. ఈ నెల 26న ప్రియాంక గాంధీ భారీ బహిరంగ సభను గద్వాలలో విజయ వంతం చేయాలని మల్లు రవి కోరారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచారం..



గద్వాల పట్టణంలోని 11వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత, ఏఐసీసీ కార్య దర్శి మాజీ ఎంపీ మల్లు రవి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మల్లు రవి మా ట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీతోనే నడిగడ్డ అభివృద్ధి జరుగు తుం దని, గత కాంగ్రెస్ పార్టీ హయాంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ప్రాంతానికి జూరాల ప్రాజెక్టు మొదలుకొని, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ఇందిరమ్మఇండ్లు, రైతులకు సబ్సిడీ ధరలో ఎరువులు, పనిముట్లు వచ్చేవని, బీఆర్ఎస్, బీజేపీలు ప్రజలకు అందా ల్సిన సంక్షేమ పథకాలు వారి అను చరులకు, వారి కుటుంబ సభ్యులకు అందుతు న్నా యన్నారు. గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని హస్తం గుర్తుకు ఓ టేసి గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నా యకులు గంజిపేట్ శంకర్, మధు సూదన్ బాబు,టిడిపి గంజిపేట్ రాములు, కౌన్సిలర్ వసీమఇషాక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

